కుమరన్ జ్యువెలర్స్‌లో ఎక్స్ఛేంజ్ మేళా





కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ది చెన్నై సిల్క్స్ ఆవరణలోని శ్రీ కుమరన్ జ్యువెలర్స్‌లో ఎక్స్ఛేంజ్ మేళాలో పాల్గొన్న నిర్వాహకులు

మూసాపేట: కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ది చెన్నై సిల్క్స్ ఆవరణలోని శ్రీ కుమరన్ జ్యువెలర్స్‌లో ఆషాఢమాసం సందర్భంగా ఎక్స్ఛేంజ్ మేళా శనివారం ప్రారంభమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. ది చెన్నై సిల్క్స్‌లో ఆషాఢమాసం పురస్కరించుకొని వావ్ ప్రైస్, ప్రతి కొనుగోలుపై 5 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్, కాంబో ఆఫర్‌తో ట్రిపుల్ ఆఫర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి 2 వేల రూపాయల కొనుగోలుపై ఖచ్చితమైై బహుమతి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఆర్.మహేష్, బ్రాంచ్ మేనేజర్ ఆర్, శర్వణన్, రామకృష్ణ, మేనేజర్లు వినయ్, త్యాగరాజన్ పాల్గొన్నారు.

గోవధ నిషేధ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి



గోశాలలో పూజలు చేస్తున్న ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు, ఎర్రం శ్రీనివాస్ తదితరులు

అఫ్జల్‌గంజ్: గోవధ నిషేధ చట్టాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయాలని బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. అఫ్జల్‌గంజ్ ఇమ్లిబన్ గోశాలలో గోవులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ..గోవధ నిషేధ చట్టం ముందుగా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా పూర్తిగా అమలు చేస్తే హిందువులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ సేనా నాయకులు ఎర్రం శ్రీనివాస్, ఆర్.శ్రీకాంత్ నాని, రవికాంత్, సునిల్ అగర్వాల్, నరేష్ రాజ్, రామేశ్వర్ మిశ్రా, ఆదిత్య ముదిరాజ్, విజయ ముదిరాజ్, తరుణ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు ఆహ్వానం



మంత్రులకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న చైర్మన్ అరవింద్, ఈఓ శ్రీనివాస్‌రాజు

లంగర్‌హౌస్: నేడు లంగర్‌హౌస్‌లో ప్రారంభమయ్యే గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవాల్లో మంత్రులు పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారని గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేష్‌కుమార్ అన్నారు. ఆదివారం ప్రారంభమయ్యే బోనాలకు ఆహ్వానిస్తూ ఆయన ఆధ్వర్యంలో శనివారం మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దానం నాగేందర్‌ను వారి నివాసాల్లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రులు నిర్వహించిన సమావేశంలో దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రాజుతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించాలని మంత్రులను కోరారు. కమిటీ సభ్యులు శోభాపాండె, రాకేష్, శ్రీకాంత్, నరేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లుగా పెంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ సుందర్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ..పర్యావరణ మనుగడతోనే మానవాళి సమాజం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజ్ సింగ్, గుణవత్‌రావు, అనిల్ సింగ్, నట్రాజ్ నామ్‌దారి, కిషన్, దీపక్ పాల్గొన్నారు.

సన్మానం



జియాగూడ: జియాగూడలో బీజేపీకి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తున్నారని జియాగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సొడమ్మతల్లి దేవస్థానంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జియాగూడ డివిజన్ నుంచి అత్యధిక ఓటు బ్యాంకు లభించినందుకు పార్టీ బీజేపీ, ఎస్సీ, బీసీ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణను సన్మానించారు. గోల్కొండ జిల్లా డైరీ సెల్ కన్వీనర్ శివకుమార్ యాదవ్, కార్వాన్ కన్వీనర్ కె.గోవర్ధన్, సుభాష్‌కుమార్ వాగ్మారే, డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్ యాదవ్, సతీష్ బిడ్లా, మనోహర్ థాక్రే, మాణిక్ ప్రభు, తులసిదాస్, రమేష్ చౌగ్లే, యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.

నేడు మాదిగ దండోరా ఆవిర్భావ సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేడి పాపన్న

గన్‌ఫౌండ్రీ: ఈ నెల 7న రవీంద్ర భారతిలో మాదిగ దండోరా 30వ ఆవిర్భావ సదస్సును నిర్వహిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ తెలిపారు. శనివారం రవీంద్రభారతిలో సదస్సు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ...ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వ్యక్తులను ఘనంగా సన్మానించుకుంటున్నట్లు వెల్లడించారు. మాదిగ సంస్కృతిపై విమలక్క, ఏపూరి సోమన్న, రామ నర్సయ్యతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల యాదగిరి మాదిగ, జలగం తదితరులు పాల్గొన్నారు.

గతేడాది బోనాల ఖర్చు పత్రాలను అందజేయండి



ఆలె జితేంద్ర

గౌలిపురా: బోనాల ఉత్సవాల సందర్భంగా గతేడాది ప్రభుత్వం నుంచి నిధులు పొందిన ఆలయాల కమిటీ ప్రతినిధులు ఖర్చు పత్రాలను దేవాదాయ శాఖ కార్యాలయంలో అందించాలని మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర సూచించారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు మంజూరు కావాలంటే గత సంవత్సరం ఖర్చు పత్రాలను సోమవారం వరకు అబిడ్స్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో లేదా ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడికి సమర్పించాలన్నారు.

డిప్యూటీ ఈఓ ఆకస్మిక తనిఖీ



బహదూర్‌పురా: బహదూర్‌పురా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను బహదూర్‌పురా డిప్యూటీ ఈఓ సత్యవతి శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డ్రస్సులు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇతర సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలను సంబంధిత ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలిస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

విజయనగర్‌కాలనీ: భావితరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యావేత్తలు జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం విజయనగర్ కాలనీ నారాయణ ఈటెక్నో పాఠశాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై, హరితహారంపై అవగాహన కల్పించారు. విజయనగర్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు వృక్షో రక్షతి రక్షితహా అంటూ ప్లకార్డులు చేతపట్టి విజయనగర్ పరిసరాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ గ్రీన్‌డే వేడుకలలో ప్రిన్సిపాల్ గంగాకిరణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓ వైపు బోనం.. మరోవైపు మొహర్రం

- ఎటుచూసినా ఆధ్యాత్మిక వాతావరణం
- నేడు గోల్కొండ అమ్మవారికి బోనాల సమర్పణ
- రేపటి నుంచి షియా ముస్లింల సంతాప దినాలు ప్రారంభం
- ఏర్పాట్లలో పోలీసులు, జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి



మీరాలంమండి మహంకాళేశ్వర అమ్మవారు



ముస్తాబయిన డబీర్‌పురాలోని బీబీకా అలావా

చార్మినార్: ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు, మొహర్రం ఒకేసారి కలిసి వస్తున్నాయి. ఈనెల 7వ తేదీ నుంచి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతుండగా.. శనివారం నెలవంక కనిపించకపోవడంతో సోమవారం నుంచి మొహర్రం సంతాప దినాలు మొదలవుతున్నాయి. ఆనందోత్సాహాల నడుమ ఈనెల 29 వరకు ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలతో నగరమంతా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుండగా.. మరో వైపు షియా ముస్లింలు సంతాప దినాలను కొనసాగించనున్నారు. దీంతో రెండు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నగరం వేదిక కానుంది. మొహర్రం సంతాప దినాలతో పాటు బోనాల ఉత్సవాలు ఒక రోజు తేడాతో కలిసి వస్తున్నాయి. నెల రోజుల పాటు బోనాల ఉత్సవాలు కొనసాగనుండగా.. మొహర్రం సంతాప దినాలు 68 రోజులు జరుగనున్నాయి. దీంతో ఎక్కడ ఎవరికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఎప్పటికప్పుడు తగిన విధంగా స్పందించడానికి జీహెచ్ఎంసీ, పోలీసులు, జలమండలి, విద్యుత్ విభాగాల అధికారులు ఇప్పటికే తగిన ఏర్పాట్లు చేశారు. నగరంలో ఏ ఉత్సవాలనైనా ఇరు వర్గాల ప్రజలు కలిసి మెలిసి నిర్వహించుకోవడం నిజాం కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. హిందూ, ముస్లింల ఐక్యతను చాటి చెప్పే విధంగా నగరంలో ఉత్సవాలు జరుగుతాయి.

రేపు ప్రారంభం కానున్న మొహర్రం సంతాప దినాలు..

హజ్రత్ ఇమాం హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ షియా ముస్లిం ప్రజలు నిర్వహించే సంతాప దినాలు ఈ నెల 6న ఆకాశంలో నెల వంక కనిపించకపోవడంతో ఈనెల 8 నుంచి మొహర్రం సంతాప దినాలను కొనసాగించనున్నారు. సంతాప దినాలను పురస్కరించుకొని డబీర్‌పురా బీబీకా అలావాలో ఆలంలను ప్రతిష్ఠించి 1వ మొహర్రం నుంచి 10వ మొహర్రం వరకు మజ్లిస్, మాతం నిర్వహిస్తారు. ఆకాశంలో నెల వంక కనిపించిన వెంటనే మరుసటి రోజు సంతాప దినాల్లో పాల్గొంటారు. సంతాప దినాల్లో భాగంగా 10న, పాతబస్తీ వీధుల్లో అంబారీతో 10వ మొహర్రం సామూహిక ఊరేగింపు కొనసాగుతుంది.

నేటి నుంచి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు..

ఈసారి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ఈనెల 7న ప్రారంభమై.. ఆగస్టు 4న ముగియనున్నాయి. ఇక ఆదివారం గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో సప్త మాతృకలకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా నగరంలోని గోల్కొండ జగదాంబిక అమ్మవారికి, బల్కంపేట్ ఎల్లమ్మ తల్లికి, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లితో పాటు విజయవాడ కనక దుర్గమ్మ తల్లికి బంగారు పాత్రలో బోనం, పట్టు వస్త్రాలు, వడి బియ్యం సమర్పించనున్నారు.

డాక్టర్ వినయ్‌కుమార్‌కు వైద్య రత్న అవార్డు



జియాగూడ: మదర్ ఫౌండేషన్ వారు వైద్యరత్న అవార్డు-2024ను తనకు ప్రకటించడం సంతోషంగా ఉందని కిమ్స్ ఆసుపత్రి ప్రముఖ పిల్లల వైద్యుడు డాక్టర్ వినయ్‌కుమార్ మంతటి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన జియాగూడలో మాట్లాడుతూ..కిమ్స్ ఆసుపత్రిలో సేవలందిస్తూనే జియాగూడ, కార్వాన్, రహింపురా, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లోన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నానన్నారు. అలాగే మురికివాడల్లో పిల్లలకు వైద్యం అందించడానికి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యం అందించడంతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో అవార్డును బహూకరిస్తున్నట్లు తెలిపారు.


నేడు ట్రాఫిక్ మళ్లింపు

గోల్కొండ: గోల్కొండ కోటలో బోనాలు జరిగే రోజులలో వాహనదారులకు పోలీసులు పలు సూచనలు జారీ చేశారు. రాందేవ్‌గూడ నుంచి మక్కై దర్వాజా, లంగర్‌హౌస్ నుంచి గోల్కొండ కోట, షేక్‌పేట్ నుంచి సెవన్‌టూమ్స్ రోడ్డుగా కోటకు వచ్చే వారు అవసరమైతే తప్పా పై రూట్‌లలో రావద్దని సూచించారు. ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య పై రూట్‌లలో వచ్చే వారు ఏవోసీ సెంటర్ ముందు వద్ద గల ఖాళీ ప్రదేశ్ ఆషూర్‌ఖానా వద్ద వాహనాలు నిలిపి నడుచుకుంటూ కోటకు రావాలన్నారు. అదే విధంగా లంగర్‌హౌస్ నుంచి వచ్చే వారు ద్విచక్ర వాహనాలకు అనుమతి ఉండదని ఇటువంటి వారు రాందేవ్‌గూడ మీదుగా ఆషూర్‌ఖానా వద్దకు వచ్చి వాహనాలు పార్కు చేయలని సూచించారు. షేక్‌పేట్ నుంచి బంజారా దర్వాజా మీదుగా వచ్చే వారు ద్విచక్ర వాహనాలను గోల్ఫ్ క్లబ్ పార్కింగ్ ప్రదేశంలో నిలపాలని, ఆటోలు, కార్లు డెక్కన్ పార్కులో పార్క్ చేయాలి.

కారు దగ్ధం

గన్‌ఫౌండ్రీ: ఎల్బీస్టేడియం ఫతే మైదాన్ క్లబ్ వద్ద కారులో మంటలు చెలరేగిన ఘటన శనివారం సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..శుక్రవారం రాత్రి ఫతే మైదాన్ క్లబ్‌కు కార్తీక్‌రెడ్డి తన బెంజ్ కారులో వచ్చారు. రాత్రి కారు స్టార్ట్ కాకపోవడంతో ఫతే మైదాన్‌పార్కింగ్‌లోనే కారును వదిలి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం కారును స్టార్ట్ చేసేందుకు కొత్త బ్యాటరీని డ్రైవర్ కిరణ్ తీసుకువచ్చాడు. బ్యాటరీని మారుస్తుండగా కారు ఇంజన్‌లో నుంచి మంటలు చెలరేగి కారు అగ్నికి ఆహుతైంది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు పక్కనే ఉన్న కార్లకు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జీహెచ్ఎంసీ కార్మికుడి ఆత్మహత్య



వినోద్ (ఫైల్)

చాంద్రాయణగుట్ట: ఆర్థిక ఇబ్బందుల కారణంగా జీహెచ్ఎంసీ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..కందికల్ భట్టీనగర్‌కు చెందిన వినోద్ (35) జీహెచ్ఎంసీ కార్మికుడిగా కొనసాగుతున్నాడు. మూడు నెలల నుంచి జీహెచ్ఎంసీ అధికారులు కొంత మంది సిబ్బందిని డీఆర్ఎఫ్‌లోకి పంపించడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులకు గురయ్యాడు. ఇంతలోనే ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి శుక్రవారం రాత్రి ఇంట్లోని దూలానికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం ఉన్నారు. జీహెచ్ఎంసీ అధికారుల కక్ష సాధింపు చర్యల కారణంగానే వినోద్ ఆత్మహత్య చేసుకున్నాడని ఇప్పటి వరకు పని చేసిన ఛాదర్‌ఘాట్‌లోని జైలు గార్డెన్ గ్రూప్ సభ్యుడు గుండెల రమేష్ 'సాక్షి'తో ఆవేదన వ్యక్తం చేశాడు.

సెల్‌ఫోన్ పోతే వెంటనే ఫిర్యాదు చేయాలి



లంగర్‌హౌస్: సెల్‌ఫోన్ పోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. లంగర్‌హౌజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో వివరించారు. డీసీపీ మాట్లాడుతూ..లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొద్ది నెలలుగా స్మార్ట్‌ఫోన్లు దొంగిలించబడటం, కనిపించకుండా పోవడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా పలు ఫోన్లు దొరికాయి. కనిపించకుండా పోయిన 54 ఫోన్లను ట్రాకింగ్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని శనివారం బాధితులను పిలిపించి నిర్ధారించి వారికి అందించారు. ఈ సమావేశంలో ఎస్సైలు రాఘవేంద్ర, రాజు, నరేందర్, ప్రీతిరెడ్డిలు ఉన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన హకీంపేట్‌లోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో షేక్‌పేట్ మండలానికి చెందిన షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలు అర్హులైన పేదింటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. పథకానికి దరఖాస్తు చేసుకునే వారు తన వద్దకు వస్తే తన కార్యాలయ సిబ్బంది అనుమానాలను నివృత్తి చేసి ఎలా దరఖాస్తు చేయాలో చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ తహసీల్దార్ అనితారెడ్డి, నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్‌నసీరుద్దీన్, నాయకులు హారూన్‌ఫరాన్ తదితరులున్నారు.

నేడు తుల్జా భవానీ అమ్మవారికి బోనాల సమర్పణ



చార్మినార్: 7న తుల్జాపూర్ తుల్జా భవానీ అమ్మవారికి రెండో వార్షికోత్సవ బోనాలను సమర్పించనున్నామని నిర్వాహకులు తెలిపారు. శనివారం డబీర్‌పురాలోని పంచ దుర్గ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి అనంతరం తుల్జాపూర్‌కు బయలుదేరామని నిర్వాహకులు నక్క మహేందర్ గౌడ్, సాత్తు లాల్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, పి.ఆనంద్ లాల్ తదితరులు తెలిపారు. తుల్జాపూర్ చేరుకున్న అనంతరం ఈనెల 7న తుల్జా భవానీ అమ్మవారికి బోనంతో పాటు అమ్మవారి ఘటం, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. గత ఏడాది నుంచి తెలంగాణ బోనాల జాతరను తుల్జాపూర్‌లో నిర్వహిస్తున్నామని.. ఈ ఏడాది ద్వితీయ వార్షికోత్సవంగా నిర్వహించనున్నామన్నారు. అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం 8న తుల్జాపూర్ నుంచి దత్తు తుల్జాపూర్ వరకు ఘటం పరిసమాప్తి సామూహిక ఊరేగింపు నిర్వహించనున్నామన్నారు.

ముగ్గురు సెల్‌ఫోన్ స్నాచర్ల అరెస్టు

సుల్తాన్‌బజార్: సెల్‌ఫోన్లు స్నాచింగ్ చేస్తున్న ముగ్గురు స్నాచర్లను సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారితో కలిసి వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా, మద్దినేనిపల్లి, గిద్దనూర్‌కు చెందిన పి.అభిషేక్ (24), ఉప్పల్‌లో ఉంటూ ఫ్లవర్ డెకరేషన్ చేస్తుంటాడు. అతని స్నేహితులు ఉప్పల్‌కు చెందిన బి.మహేష్ (26), మరో స్నేహితుడు చెంగిచెర్లకు చెందిన తనీష్క్(24) కలిసి ఎంజీబీఎస్ వద్ద సూరం ఆదేల్లుకు సంబంధించిన సెల్‌ఫోన్‌ను స్నాచింగ్ చేశారు. ఆదేల్లు ఫిర్యాదు మేరకు ఈనెల 3న కేసు నమోదు చేసుకున్న పోలీసులు ద్విచక్ర వాహనంపై సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసినట్లు తెలుసుకుని నారాయణగూడ అఫ్జల్‌గంజ్ పోలీసులతో టీమ్‌లుగా ఏర్పడి సీసీ ఫుటేజీని పరిశీలించడంతో ఆ ద్విచక్ర వాహనం తనీష్క్ తండ్రిదిగా తేలింది. తనీష్క్‌ను అరెస్టు చేసి విచారించడంతో పాత నేరస్తులైన అభిషేక్, మహేష్ గురించి తెలిసింది. తనీష్క్‌కు డ్రగ్స్ అలవాటు చేసి నేర ప్రవృత్తిపై ఆకర్షించారని తేలడంతో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి ఓ ద్విచక్ర వాహనం, మొబైల్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

వైభవంగా మహంకాళేశ్వరి మహాభిషేకం



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, చంద్రకళ దంపతులు

చార్మినార్: మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయంలో శనివారం లోకకల్యాణార్థం..మహంకాళేశ్వర పరివార సహిత మహంకాళేశ్వరి మహాభిషేకం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అలంకార బ్రహ్మ ఆత్రేయాచార్యుల ఆధ్వర్యంలో ఈ మహాభిషేకం కనుల పండువగా జరిగాయి. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు అధికార, అనధికార ప్రముఖులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పసుపు, కుంకుమలతో పాటు 108 రకాల సుగంధ ద్రవ్యాలు, ఫల్ల రసాలతో అమ్మవారికి మహాభిషేకం చేశారు. అనంతరం అలంకరణ, హారతులతో పాటు ప్రసాద వితరణ జరిగింది.

నేటి నుంచి 26 వరకు రుద్ర సహిత త్రిశతచండీ మహాయాగం..



అమ్మవారికి మహాభిషేకం

ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 7వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. 20 రోజుల పాటు దీక్షా పూర్వకంగా వేద పండితులతో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆలయంలో ధ్వజారోహణ చేయనున్నారన్నారు.

సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



అబిడ్స్: సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేవైఎం గోషామహల్ కన్వీనర్ సోమరాజ్ సింగ్ పేర్కొన్నారు. ధూల్‌పేట పరిసరాల్లో విద్యార్థుల బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం సోమరాజ్ సింగ్ మాట్లాడుతూ..సమాజ సేవ చేసినందుకు సమాజ అభ్యున్నతికి, సమాజ సంక్షేమానికి యువత ముందుకు రావాలన్నారు.

శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



అబిడ్స్: డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అబిడ్స్ కట్టెల మండిలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ డి.గోపాల్‌జీ, బీజేపీ రాష్ట్ర నాయకులు సుభాష్ చందర్, దాసరి చంద్రశేఖర్, సుధాకర్, హైదవి రెడ్డి నివాళులర్పించారు. గోపాల్‌జీ మాట్లాడుతూ.. శ్యామా ప్రసాద్ చేసిన సేవలు అమోఘమన్నారు.

రూ.700 కోసం స్నేహితుడిపై కత్తితో దాడి

చాంద్రాయణగుట్ట: చే బదులుగా తీసుకున్న రూ.700 తిరిగి ఇవ్వలేదన్న కోపంతో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన ఘటన శనివారం శాలిబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కాలాపత్తర్‌కు చెందిన తాహెర్ (22) వద్ద అతని స్నేహితుడైన షేక్ అలీం(24) రూ.700 అప్పుగా తీసుకున్నాడు. శనివారం మధ్యాహ్నం బాయ్స్ టౌన్ పాఠశాల ప్రాంతంలో ఇద్దరు తారసపడగా, డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన తాహెర్ కత్తితో అలీంపై దాడి చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ

నాంపల్లి: శాంతిభద్రతల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా అప్పలనాయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ ఇన్‌స్పెక్టర్ అభిలాష్ టప్పాచబుత్ర డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. శనివారం మధ్యాహ్నం అభిలాష్ నుంచి అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరించారు. అప్పలనాయుడు మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పాటుపడుతానని చెప్పారు. నేరాల నియంత్రణకు ప్రతి పౌరుడూ సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client is intending to purchase the below mentioned schedule of property from its OWNER **Sri. ATUL KUMAR SANGHI S/o. Late AMBIKA PRASAD SANGHI**, aged about 54 years, Occ:- Business, R/o. H.No.12-2-833, Asha Kunj, MIGH Colony, Mehdipatnam, Hyderabad-500028. Telangana State.

If any Person/ Establishment/ Officer/ Organization/ Bank/ Government agent or State Government e.t.c is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/ her/their objections/ claims/ details of dispute/s within Seven (7) days from the date of this publication, failing which, my client Will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/ objections/ disputes in respect of the Schedule Property and thereafter no claims/ objections/disputes will be entertained.

Schedule of Property

ALL that Eastern portion of House Property bearing Municipal No.12-2-833/3, (PTIN. 1121203890) with plinth area of 1500 Sq. feet on land admeasuring 332.00 Sq. yards, situated at Asif Nagar Village, MIGH Colony, Mehdipatnam, Hyderabad-500028 (T.G)

Boundaries

North : J.N. Residency
South : Road
East : Property of Trilok Kumar Sanghi and Sons
West : Western Portion of land Allotted to Adarsh Kumar Sanghi

Sd/- SYED AZMATHULLAH
(Advocate)
12-2-417/C/39, Ushodaya Colony, Guddimalkapur, Mehdipatnam, Hyderabad.
Mobile No. 9182540493, 8639391997